గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. జి. చంద్రయ్య

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఏం.ఎస్.కె.జైస్వాల్

సి.యం.ఏ.నెం.205/2015

తీర్పు:

(తీర్పు రాసివెలువరించినవారు గౌరవనీయశ్రీ న్యాయమూర్తి యం.యస్.కె.జైస్వాల్)

జంగారెడ్డి గూడెం పంచాయితీ మరియు మండలం, పశ్చిమ గోదావరి జిల్లాలో తన మైనర్ కుమారుడు చల్లా శివ శ్రీకి చెందిన సర్వే నెం.362లోని ప్లాట్ నంబర్లు 49 మరియు 50లోని 300 చదరపు గజాల ఇంటి స్థలమైన షెడ్యూలు ఆస్తిని అమ్మడానికి అవకాశం ఇవ్వాలని కోరుతూ అపిలెంట్ వేసిన పిటిషన్ ను కొట్టివేస్తూ జి.డబ్ల్యు.ఓ.పి.నెం.717/2012లో 27-06-2013.న పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులోని వివేకవంతుడైనప్రధాన జిల్లా జడ్జి వెలువరించిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఈ సివిల్ మిస్లేనియస్ అప్పీలు దాఖలైంది.

అప్పీలుదారు ప్రస్తుతం పన్నెండు సంవత్సరాల వయసున్న చల్లా శ్రీ పేరు గల మైనరు కుమారుడికి తండ్రి.అప్పీలుదారు తడికమళ్ల నాగమణి నుంచి 01-07-2009న షెడ్యూలు ఆస్తిని రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు కింద రూ.78,000/- విలువ గల ప్రతిఫలంతో తన మైనర్ కుమారుడి పేరు మీద కొనుగోలు చేశారు.అయితే, తన కుమారుడు ఆకస్మికంగాపడిపోవడంతోప్రమాదం జరిగి ఆ ప్రమాదంలోఅతని ఛాతీ పక్కటేముకలకు తీవ్ర గాయాలైనాయి; అందుకు నిరంతర వైద్య చికిత్స అవసరమని అతన్ని మెరుగైన చికిత్స కోసం ఏదైనా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు తరలించి వైద్యం చేయించాల్సిందిగా ఇరుగు పొరుగు సూచించడంతో అతని చికిత్సకు అధిక మొత్తంలో వెచ్చించాల్సిన అవసర మొచ్చిందని అప్పీలుదారు నివేదించాడు.

అప్పీలుదారు ఇంకనూ చెప్పుకుంటూ మైనరు బాలుడి చికిత్స ఖర్చులు భరించే ఆర్థిక శక్తి మరియు ఇబ్బందులను అధిగమించలేకపోవడంతో తాము జంగారెడ్డి గూడానికి చెందిన ఉప్పల రామరావు గారి భార్య అయిన శ్రీమతి ఉప్పల శ్రీ లక్ష్మితో 03-09-2011న రూ.4,20,000/- విలువ గల ప్రతి ఫలంతో షెడ్యూలు ఆస్తి అమ్మకం ఒప్పందం కుదుర్చు కున్నామని, అందులోంచి రూ.1,50,000/- ఇప్పటికే తీసుకుని మైనరు కుమారుడి వైద్యానికి ఖర్చు చేసినట్టుగా నివేదించాడు.

అప్పీలుదారు తన మైనరు కుమారుడి చికిత్స ఖర్చులను సమకూర్చేందుకు షెడ్యూలు ఆస్తిని విక్రయించాలనుకున్నప్పుడు పరిహారం అభ్యర్థించే క్రమంలో తను విక్రయ ప్రతిఫలాన్ని ఏదేని జాతీయ బ్యాంకులో డిపాజిట్ చేస్తానంటూ సూచించడంలో అర్థం లేదని అప్పీలుదారు వినతిని తిరస్కరిస్తూ దిగువ కోర్టు దరఖాస్తును కొట్టివేసింది.

కేసు విచారణకు వచ్చిన సందర్భంలోనే అప్పీలుదారు, మరియు అతని భార్య, వాళ్ల మైనరు కుమారుడైన చల్లా శివ శ్రీని మేము పిలిపించి ప్రసక్తిలో ఉన్న ఆస్తిని అమ్మే ఆవశ్యకత మరియు సందర్భం ఏ మొచ్చిందని మేము వారిని విచారించాము.ఇరువైపు వాదనలు విన్న తర్వాత అప్పీలుదారు మైనరు కుమారుడైన చల్లా శివ శ్రీకు చెందిన ఆస్తిని ఈ దిగువ షరతులకు లోబడి అమ్ముకోవడానికి అవకాశం ఇవ్వడానికి ఇది సహేతుకమైన కేసుగా న్యాయస్థానం సంతృప్తి పడింది.

" ఏదైనా అమ్మకం చెల్లింపులకు సంబంధించి తీసుకునే శేష భాగాన్ని మైనరు కుమారుడైన చల్లా శివ శ్రీ పేర ఏదైనా జాతీయ బ్యాంకులో ఆరు సంవత్సరాలకు ఫిక్సడ్ డిపాజిట్ (నియమిత కాలం వరకు నిలవ చేసే పైకం) చేయాలని ఇంకా మైనరు కుమారుడు యుక్తవయసుకు చేరుకునే దాకా దాన్ని కొనసాగించాలి.అయినప్పటికిని, అప్పీలుదారు/ మైనరు కుమారుడి తండ్రి ఆ పిక్సెడ్ డిపాజిట్ మీద జమ అయ్యే త్రైమాసిక వడ్డీని వాపసు తీసుకునేందుకు అర్హుడు.షరతులు అతిక్రమిస్తే అప్పీలుదారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుంది.

పైన ఉదహరింపబడిన షరతులతో సివిల్ మిస్లేనియస్ అప్పీలును అనుమతిస్తున్నాముసవాలు చేయబడిన తేదీ.27-06-2013. నాటి దిగువ కోర్టు ఉత్తర్వులు రద్దు అయినవి.ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే అవి ముగించడమైనది..

న్యాయమూర్తి జి. చంద్రయ్య

న్యాయమూర్తి ఏం.ఎస్.కె.జైస్వాల్

09.04.2015